భవిష్యత్ ప్రజాపాలన
తెలుగు దినపత్రిక







# సీఎం కప్ గోల్డ్ మెడల్ మరియు సిల్వర్ మెడల్స్ లలో సత్తాచాటి స్టేట్ లెవల్ లో సెలెక్ట్ అయిన దేవరకొండ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినీలు





**నల్లగొండ దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన జర్నలిస్ట్ తిరుపతి**

తెలంగాణ గిరిజన మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినీలు రెండవ ఎడిషన్ సీఎం కప్ డిస్ట్రిక్ట్ లెవెల్ కాంపిటీషన్స్ నల్లగొండ ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ రకాల ఆటలలో మన దేవరకొండ గిరిజన మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినీలు సత్తాచాటారు వివిధ ఆటలలో విజయాన్ని సొంతం చేసుకొని మెడల్స్ ను అందుకున్నారు అంతేకాకుండా తదుపరి ఆటలకు స్టేట్ లెవల్ లో సెలెక్ట్ అయ్యారు వారు అథ్లెటిక్స్ -

ఎస్.ప్రత్యూష 100మీ సిల్వర్ మెడల్
పి.దివ్యా లాంగ్ జంప్ సిల్వర్ మెడల్ మరియు 400మీ.గోల్డ్ మెడల్
ఆర్.సుమంజలి షార్ట్ సిల్వర్ మెడల్
యోగ కాంపిటీషన్లో
సౌజన్య. గోల్డ్ మెడల్
సంధ్యా.సిల్వర్ మెడల్
సుమలత.కాంస్య మెడల్
జూనియర్ యోగ కాంపిటీషన్లో
శిరీష.సిల్వర్ మెడల్
ప్రతిష్ట కాంస్య మెడల్
సాఫ్ట్ బాల్ సెకండ్ విజేత నల్లగొండ
స్టేట్ లెవల్ కాంపిటీషన్స్ లో సెలక్ట్ అయిన విద్యార్థులు
ఇ.శిరీష,కె.పూజిత,ఎస్.ప్రత్యూష,ఏ.శ్రీజమరియు కె.నిఖిత సెలెక్ట్ స్టేట్ లెవల్ హ్యాండ్బాల్ అని కొనియాడారు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. హరిప్రియ గారు, చదువులలోనే కాకుండా వివిధ గేమ్స్ లో మా విద్యార్థులు సాధించిన పథకాలకు మా కళాశాల తరుపున హర్షం వ్యక్తం చేస్తున్నాను మరియు మా అధ్యాపక బృందం, జీ. మహేశ్వరి ఫిజికల్ డైరెక్టర్ మరియు ఇతర సిబ్బందిల చొరవను అభినందించారు మాతోటి మిత్రులు మెడల్స్ సాధించి స్టేట్ లెవల్ సెలక్ట్ అయినందుకు సంతోషంగా ఉందన్నారు మరియు ముందు ముందు జరిగే గేమ్స్ లో మంచిగా రాణించి కాలేజ్ కి మంచి పేరు తెస్తారు అని ఆశాభావం వ్యక్తం చేసిన తోటి విద్యార్థులు

# నక్కలపెంట తండ గ్రామ పంచాయతీ అభివృద్ధియే నా మొదటి లక్ష్యం..







**కొండమల్లెపల్లి భవిష్యత్ ప్రజాపాల**

ఈరోజు నక్కలపెంట తండ గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ శ్రీమతి జాటావత్ విమల స్వామినాయక్ గారి అధ్యక్షతన గ్రామ పంచాయతీ సాధారణ సమావేశం (జనరల్ బాడీ ) ఏర్పాటు చేసి

ఈ క్రింది అభివృద్ధి పనులు

1.మెగావత్ సర్య ఇంటి దగ్గర కొత్త మోటర్ కొనుగోలు చేయాలనీ
2.మూల తండ లో కొత్తగా పైప్ లైన్ వేసి ఇంటింటికి నీళ్లు అందించుట గురించి
3.అంగన్వాడీ సెంటర్ కి టాయిలెట్స్ కట్టించుట గురించి
4.అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్డు సంఘ భవనం నిర్మాణం చేపట్టుట గురించి
5.దోమల నివారణకు ఫోగింగ్ చేపించుట
6 మిషన్ భగీరథ పైప్ లైన్స్ రిపేర్,కొత్త నల్ల కనెక్షన్ ఇవ్వటం
7 100% ఇంటి పన్నులు వసూలు చేయుట గురించి

మరియు ఇతర అభివృద్ధి పనులు గురించి వార్డ్ సభ్యులు సమక్షంలో చర్చించి తీర్మానించడం జరిగింది

# ఇదేనా కాంగ్రెస్'ప్రజా పాలన'..?

- పసిబిడ్డ ప్రాణం కంటే పాలకుల లిసంబరాలు ఎక్కువయ్యాయా?
- ఇప్పటికీ స్పందించని నాగర్కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి..





**అచ్చంపేట భవిష్యత్తు ప్రజా పాలన జర్నలిస్టు జలగం సురేందర్ :**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ అసలు రంగు బయటపడుతోంది. కాంగ్రెస్ సర్పంచ్ దాడిలో ఏ పాపం ఎరుగని పసిబిడ్డ ప్రాణాలు కోల్పోయింది. ఆ పసికందు మృతదేహాన్ని చేతబట్టుకుని ఆ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు గుండెలు పగిలేలా రోదిస్తున్నారు.కానీ, ప్రజలకు అండగా ఉండాల్సిన నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే ఏం చేస్తున్నారు?బాధిత కుటుంబాన్ని పరామర్శించి, నిందితులపై చర్యలు తీసుకోవాల్సింది పోయి.. అచ్చంపేట నియోజకవర్గంలో దేవుని సేవ పేరిట సంబరాల్లో, వేడుకల్లో మునిగిపోయారు.ఎక్కడ పోయింది మీ మానవత్వం?పేదలకు మీరు చేసే న్యాయం ఇదేనా?పసిబిడ్డను బలితీసుకున్న కాంగ్రెస్ నాయకుడిపై చర్యలు ఎప్పుడు?బాధిత కుటుంబానికి వెంటనే న్యాయం జరగాలని ప్రజలు కోరుకుంటున్నారు .

